

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, | సోమవారం నవంబర్ 02,2026

నేడు మోతె మండలానికి ఎమ్మెల్యే రాక

మూడు గ్రామాల్లో పరామర్శలు..
విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

మోతె నవంబర్ 01(విజన్ ఆంధ్ర)



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు రాయికుంట తండాలో భూక్య బిచ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. 11:30 గంటలకు రాందాస్ తండాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య దస్రు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు రాంపురం తండాలో అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర రాములు నాయక్‌ను పరామర్శిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కోరారు.

నీరు లేక నెర్రెలు బారుతున్న నేల!

నాంపల్లి,నవంబర్, 01(విజన్ ఆంధ్ర):



ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం ప్రకృతి పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడిన వ్యవసాయ భూములు నేడు నీరు లేక బీడువారుతున్నాయి. చినుకు జాడ లేక భూమి నెర్రెలు బారుతోంది. పంటలు సాగు చేయాల్సిన సమయంలో పొలాలు ఎండిపోయి కనిపిస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతున్నాయి. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలబోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో వ్యవసాయ బావులు, బోర్లలో నీటి మట్టం తగ్గుతోంది. దీంతో సాగునీటి కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కొన్నిచోట్ల పంట పొలాల్లో తేమ పూర్తిగా తగ్గిపోవడంతో భూమి బీటలు వారుతోంది. పచ్చదనంతో కళకళలాడాల్సిన పొలాలు నేడు ఎండిన నేలతో దర్శనమిస్తున్నాయి. పేజి 2లో

సరిహద్దులు దాటిన సేవాభావం.. చీకటిని తరిమికొడుతున్న తెలంగాణ విద్యుత్ వీరులు!

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పునరుద్ధరణకు పస్తాల సిబ్బంది అహర్నిశల శ్రమ
ఐదు రోజులుగా అంధకారంలో ఉన్న గ్రామాలకు వెలుగులు పంచేందుకు రాష్ట్ర సరిహద్దులు దాటి సేవా యజ్ఞం

నాగారం, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర):

కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం కేవలం బాధ్యత కాదు.. అది నిజమైన మానవత్వానికి ప్రతిరూపం. రాష్ట్రాల సరిహద్దులు దాటినా సేవాభావానికి ఎలాంటి హద్దులు ఉండవని తెలంగాణ విద్యుత్ సిబ్బంది తమ అంకితభావంతో నిరూపిస్తున్నారు. ఆపదలో ఉన్న ప్రజల ముఖాల్లో మళ్లీ వెలుగులు నింపేందుకు తమ శ్రమనే సేవగా మలుచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా జెక్కారం, బొండాడ గ్రామాల్లో గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటిలో మగ్గుతున్న గ్రామాల పరిస్థితిని గుర్తించిన తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట డివిజన్, నాగారం



సబ్‌డివిజన్ పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన విద్యుత్ సిబ్బంది బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. పేజి 2లో

మునుగోడు అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం!

ప్రజల కోసం పదవులైనా వదులుకుంటా.. రెండేళ్లలో గట్టుప్పల్ రూపురేఖలు మారుస్తా
పదేళ్లు అధికారం అనుభవించి మునుగోడుకు ఏం చేశారు?
మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి నిప్పులు
సాగునీరు తేల్చలేని వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటమా?

గట్టుప్పల్, నవంబర్ 1, (విజన్ ఆంధ్ర):

మునుగోడు అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ప్రజల ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజల కోసం పదవులను సైతం పేజి 2లో

చూపు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు అక్టోబర్ నవంబర్ 01(విజన్ఆంధ్ర)



మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రోజున ఉచిత కంటి క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ.

మీ బాధ్యత నాదే ధైర్యంగా వెళ్లి కండ్లు చూయించుకుని రండి, ముసలోళ్ల సూపు బాగుకోసం నిర్విరామంగా ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ, 18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే

ఖమ్మం వరంగల్ నల్గొండ. పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి.

మునుగోడు నవంబర్ 01(విజన్ఆంధ్ర)



అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత భాస్కర్ పిలుపుమేరకు మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఖమ్మం,వరంగల్ ,నల్గొండ, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీం సభ్యుడు రవితేజ మాట్లాడుతూ, పట్టభద్రులు గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలని, ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు లో క్యాంప్ నిర్వహించాము. టీం సభ్యులం అందరం అందుబాటులో ఉండి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో. పాల్గొన్నవారు రాపోల్

నవీన్ కుమార్, వరికుప్పల ముత్యాలు, కృష్ణ , వీరస్వామి,మేడి అఖిల్ , స్వామి, ఈ ఎల్ వి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి..)

వదులుకుంటానని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండేళ్లలో గట్టుప్పల్ మండల అభివృద్ధి రూపురేఖలు మార్చి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పదవుల కోసం రాజకీయాలు చేయడం తనకు తెలియదని, ప్రజల కోసం పోరాడటమే తనకు తెలుసని పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో కురుమ సంఘానికి చెందిన శ్రీ బీరప్ప గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మొక్క నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

పదేళ్లు అధికారం.. మునుగోడుకు ఒరిగిందేమిటి?

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని రాజగోపాల్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి మునుగోడు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారం అనుభవించినా నియోజకవర్గానికి సాగునీరు అందించలేకపోయారని మండిపడ్డారు. శివన్నగూడెం ప్రాజెక్టుకు నీళ్లు ఎక్కడి నుంచి తీసుకురావాలనే విషయంలో కూడా స్పష్టత ఇవ్వలేని వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ఇప్పుడు మళ్లీ రాజకీయ విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కనీసం గట్టుప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేయలేని గత పాలకులు ఇప్పుడు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తన రాజీనామా పోరాటం, ప్రజల ఉద్యమ ఫలితంగానే గట్టుప్పల్ మండలంగా, చండూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. పదవుల్లో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు గుర్తుకురాని వారికి ఇప్పుడు రాజకీయ విమర్శలు చేయడం మాత్రం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు.

ప్రజల కోసం పదవులైనా వదులుకుంటా!

రాజకీయాల్లో తనను ఎవరూ ప్రలోభాలకు గురిచేయలేరని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. పదవులు, అధికారం తనకు ముఖ్యం కాదని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ముఖ్యమని అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే ఎంతటి వారినైనా ఎదిరిస్తానని తేల్చిచెప్పారు. అవినీతిని ఏమాత్రం సహించేది లేదని, పేదలకు న్యాయం జరగాలంటే వ్యవస్థలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తున్న బెల్ట్‌షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కురుమ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అప్పుల కుప్పగా మార్చిన గత పాలకులు!

గత ప్రభుత్వం చేసిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చించి మునుగోడు సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఏళ్ల తరబడి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ఆశలను నెరవేర్చడమే తన లక్ష్యమని చెప్పారు.

రెండేళ్లలో గట్టుప్పల్ అభివృద్ధి చేసి చూపిస్తా!

గట్టుప్పల్ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందకపోయినా అభివృద్ధి విషయంలో రాజీపడబోనని స్పష్టం చేశారు. రెండేళ్లలో గట్టుప్పల్ మండలాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టి ప్రజలకు తన పనితీరు ఏమిటో చూపిస్తానన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.రాజకీయాల్లో విమర్శలు చేయడం సులభమేనని, కానీ ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం, అభివృద్ధి చేసి చూపించడం అంత సులభం కాదని పరోక్షంగా ప్రత్యర్థులకు చురకలంటించారు. మాటలతో కాకుండా చేతలతోనే తన సత్తా నిరూపిస్తానని స్పష్టం చేశారు. మునుగోడు ప్రజల ప్రయోజనాలే తనకు ప్రథమ ప్రాధాన్యతని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభ శ్రీనివాస్‌రెడ్డి, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్, కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య,డిసిసిబి మాజీ చేర్మెన్ కుంభం శ్రీనివాస్,కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, కేవైసి రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేశం,కంచుకట్ల సంపత్, సర్పంచ్ లు నామని జగన్నాధం,రావుల స్వప్న,రమేష్ సింగం వెంకటేశం,బిమనపల్లి రామయ్య, చందా శ్రీలత వెంకటేష్, మెరుగు సాలమ్మ,దండుయాదగిరి రెడ్డి,దోర్నాల భరద్వాజ్,నేత,మంగ వెంకటేష్, కుండే చంద్రయ్య,కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులు దాటిన సేవాభావం.. చీకటిని తరిమికొడుతున్న తెలంగాణ విద్యుత్ వీరులు!

(మొదటి పేజీ తరువాయి..)

తమ సొంత ప్రాంతం కాకపోయినా, మరో రాష్ట్రంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే మానవతా దృక్పథంతో అక్కడికి చేరుకుని విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో అహర్నిశలు శ్రమిస్తున్నారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, దెబ్బతిన్న వ్యవస్థ పునరుద్ధరణ వంటి పనుల్లో ఎండనక, వాననక, కష్టనష్టాలను లెక్కచేయకుండా తమ వంతు కృషి చేస్తున్నారు. ఈ సేవా యజ్ఞంలో మేడే వికాస్, గాజుల అశోక్, తాడమల్ల అఖిల్, నాతి సవీన్, చిత్తలూరు బన్నీ, కట్ల అంజయ్య, పులుసు శివ, ఆకుల రాంబాబు, మహేష్ తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొంటూ విశేష సేవలందిస్తున్నారు.విద్యుత్ స్తంభాలపై వారి శ్రమ.. గ్రామాల ఇళ్లలో వెలుగులుగా మారుతోంది. వారి చెమట చుక్కలు బాధిత కుటుంబాల జీవితాల్లో ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయి. విధి నిర్వహణను మించిన మానవతా బాధ్యతతో మరో రాష్ట్ర ప్రజల కోసం సేవలందించడం నిజంగా అభినందనీయం.

రాష్ట్రాలు వేరైనా మనుషుల మధ్య అనుబంధం ఒక్కటేనని, భాషలు వేరైనా బాధ ఒక్కటేనని, సరిహద్దులు వేరైనా సేవాభావం ఒక్కటేనని పస్తాల విద్యుత్ సిబ్బంది తమ కార్యాచరణతో చాటిచెబుతున్నారు.

చీకటిలో ఉన్న గ్రామాలకు వెలుగులు అందించడమే కాకుండా.. ఆపదలో ఉన్నవారికి మానవత్వం ఇంకా బతికే ఉందనే భరోసా కల్పిస్తున్నారు. తెలంగాణ విద్యుత్ సిబ్బంది చూపుతున్న ఈ సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శం.. వారి అంకితభావానికి హృదయపూర్వక అభినందనలు!

"వారు వెలిగిస్తున్నది కేవలం విద్యుత్ దీపాలనే కాదు.. ఆపదలో ఉన్న ప్రజల గుండెల్లో ఆశాదీపాలను కూడా!"

చూపు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి..)

సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది,ఇప్పటి వరకు 17 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 13430 మందికి కంటి పరీక్షలు చేయించి 2859 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 6075 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు,ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ సర్స్ కోమటిరెడ్డి లక్ష్మీ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు,అనంతరం తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళు లర్పించారు,మొత్తం 4 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న వృద్దులను, మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుతున్నతీరును పరిశీలించారు,ఆపరేషన్లకు ఎంపికైన వుద్దులను వృద్ద మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు,కంటి చూపు అనేది ప్రతిఒక్కరికి చాలా ముఖ్యమని నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాదపడకుండా వారికి మెరుగైన కంటి వైద్యం అందించడమే తమ ఫౌండేషన్ లక్షమని అన్నారు,వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి



భోజన సదుపాయం కల్పించి ప్రతి ఒక్కరు తిన్నారా లేదా అని దగ్గరుండి చూసుకున్నారు, శిబిరంలో 623 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 228 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు,వీరిలో 109 మందిని వెంటనే హైదరాబాద్ లోని శంకరా కంటి ఆసుపత్రికి పంపించారు,ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో. నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

నీరు లేక నెర్రెలు బారుతున్న నేల!

(మొదటి పేజీ తరువాయి..)

పంటలపై తీవ్ర ప్రభావం

వర్షాధారంగా వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు సరైన సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడులపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగించే రైతు కుటుంబాలు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నాయి.

పశువులకు తప్పని నీటి, మేత కష్టాలు

వర్షాలు లేకపోవడం వ్యవసాయ రంగానికే కాకుండా పశుపోషణపైనా ప్రభావం చూపుతోంది. చెరువులు, కుంటల్లో నీరు లేక పశువులకు తాగునీటి సమస్య ఏర్పడుతోంది. పచ్చిక బయళ్లు ఎండిపోవడంతో పశువులకు మేత దొరకడం కష్టంగా మారుతోంది. దీంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కోసం ప్రజలు, పశువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ప్రకృతి మార్పులపై ఆందోళన

ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమయ్యే సహజ దృగ్విషయం. దీని ప్రభావం ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటుంది. వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతల్లో మార్పులు, దీర్ఘకాలిక పొడి వాతావరణం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశాలుంటాయి. అయితే ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు ఎల్‌నినో ఒక్కటే కారణమని చెప్పలేం. స్థానిక వాతావరణ పరిస్థితులు, రుతుపవనాల గమనంతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావం చూపుతాయి.

ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితులను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతులను గుర్తించి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువులు, కుంటల్లో నీటి నిల్వల పెంపు, భూగర్భ జలాల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తున్నారు. అలాగే రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించి అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు అందించాలని కోరుతున్నారు.ఒకవైపు ఎండ వేడి.. మరోవైపు చినుకు జాడ లేక ఎదురవడం.. ఇంకోవైపుఅడుగంటుతున్న నీటి వనరులు.. వెరసి రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. ప్రకృతి కరుణించి వర్షాలు కురవాలని, భూమి మళ్లీ పచ్చదనంతో కళకళలాడాలని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

నాలుగు రోజులుగా భగీరథ నీళ్లు బంద్.. ట్యాంకర్లే దిక్కు!

-- తాగునీటి కోసం గ్రామస్తుల అవస్థలు

-- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామపంచాయతీ

మునగాల నవంబర్01 (విజన్ ఆంధ్ర)



మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటిపోవడం, మరోవైపు చేతిపంపులు, బావుల్లో నీరు లేకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ నీటి సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఉన్నతాధికారులను కోరారు.నీటి సరఫరా పునరుద్ధరణకు సమయం పడుతుండటంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మళ్లీ పాతకాలపు ఆహారపు అలవాట్ల వైపు జనం అడుగులు!

జొన్న, సజ్జ అన్నానికి పెరుగుతున్న ఆదరణ..

మట్టి కుండలో నీరు త్రాగేందుకు జనం ఆసక్తి

నాంపల్లి,నవంబర్,01(విజ న్ ఆంధ్ర



కాలం మారుతున్న కొద్దీ మనిషి జీవనశైలిలోనూ ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆధునికత పేరుతో పాతకాలపు ఆహారపు అలవాట్లకు దూరమైన ప్రజలు.. ఇప్పుడు మళ్లీ సంప్రదాయ పద్ధతుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు పల్లె ప్రజల నిత్య ఆహారంగా ఉన్న జొన్న రొట్టెలు, సజ్జ అన్నం, రాగి సంగటి వంటి చిరుధాన్యాల ఆహారానికి నేడు పట్టణాలు, పల్లెల్లోనూ ఆదరణ పెరుగుతోంది. ఒకప్పుడు పేదవారి ఆహారంగా భావించిన జొన్నలు, సజ్జలు నేడు ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లు, అనారోగ్య సమస్యలపై ఆందోళనతో చాలామంది బియ్యం ఆధారిత ఆహారానికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను ఎంచుకుంటున్నారు. ప్రకృతి సిద్ధమైన ఆహారం, సంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను గుర్తించి పాతకాలపు ఆహారపు పద్ధతులను తిరిగి ఆచరిస్తున్నారు.మరోవైపు తాగునీటి విషయంలోనూ పాతకాలపు పద్ధతులపై ఆసక్తి పెరుగుతోంది. గతంలో ప్రతి ఇంట్లో కనిపించే మట్టి కుండలు, మట్టి పాత్రలు నేడు మళ్లీ ప్రత్యేక ఆకర్షణగా మారుతున్నాయి. ఫ్రిజ్‌లలో చల్లబరిచిన నీటికి బదులుగా మట్టి కుండల్లో నిల్వ చేసిన సహజంగా చల్లబడిన నీటిని తాగేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. దీంతో మార్కెట్లలో మట్టి కుండలు, మట్టి సీసాల కోసం వెతుకులాట మొదలైంది. ప్లాస్టిక్, ఇతర ఆధునిక పాత్రలకు బదులుగా సంప్రదాయ మట్టి పాత్రలను ఉపయోగించాలనే ఆలోచన పెరుగుతోంది. ప్రకృతికి దగ్గరగా ఉండే ఆహారం, సంప్రదాయ పాత్రల వినియోగం పట్ల ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. మొత్తంగా చూస్తే.. ఆధునిక జీవనశైలితో పరుగులు తీసిన జనం మళ్లీ మన పూర్వీకుల ఆహారపు అలవాట్లు, జీవన విధానాల వైపు అడుగులు వేస్తుండటం విశేషం. పాతకాలపు పద్ధతులే ఆరోగ్యకరమైన జీవనానికి మార్గమనే భావన నేటి తరంలోనూ బలపడుతోంది.

నాగార్జునసాగర్ లో లేవల్ కాలువలో ప్రమాదకర రసాయనాలు.....

నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ

ప్రతినిధి,నవంబర్01(విజన్ ఆంధ్ర);



నల్లగొండ జిల్లా,పెద్దవూర మండలం,చింతపల్లి సమీపంలోని నాగార్జునసాగర్ లో లెవల్ కాలువలో ప్రమాదకర రసాయనాలను పారబోసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.గుర్తుతెలియని వ్యక్తులు కాలువలో రసాయనాలను పారబోసినట్లు గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై స్పందించిన పోలీసులు,రసాయనాలను కాలువలో పారబోసిన వ్యక్తులను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.తాగునీరు,సాగునీటికి ఉపయోగపడే జలవనరుల్లో రసాయనాలు కలవడం వల్ల ప్రజలకు,పర్యావరణానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాలువలో రసాయనాలు పారబోసిన వారిని వెంటనే గుర్తించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు కాలువలోని నీటి నమూనాలను సేకరించి, రసాయనాల స్వభావాన్ని నిర్ధారించడంతోపాటు కాలుష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సూర్యాపేట జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రామాంజి గౌడ్

గరిడేపల్లి నవంబర్ 1 విజన్ ఆంధ్ర



గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి, సురమాంబ తల్లి ఆలయంలో ఈరోజు సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ రామాంజి గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సమాజం ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామిని, సురమాంబ తల్లిని భక్తిశ్రద్ధలతో పూజించారు. గౌడ సమాజానికి కులదైవాలు ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తాయని, కులవృత్తి జీవనాధారమైతే కులదైవం ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు ఆదర్శమని తెలిపారు. గౌడ జాతి ఐక్యతతో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్, లకారం మాజీ సర్పంచ్ గురుపాదం, హుజూర్‌నగర్ మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పెద్దగౌడ్ గుడిపాటి నరేందర్, నల్లగొండకు చెందిన అయితగాని శ్రీనివాస్, అయితగాని సత్యనారాయణ, అయితగాని శ్రీనాథ్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' నిరసన ర్యాలీ.....

రామ్‌లీలా మైదానంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ఎమ్మెల్యే వేముల వీరేశం...

బీబీనగర్:01/నవంబర్ (విజన్ ఆంధ్ర)



రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' నిరసన ర్యాలీలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరిని నిరసిస్తూ, ప్రజల ఓటు హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్లోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్, దండెం ప్రభాకర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహా ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు

అడ్డగూడూరు, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర):



ఓట్ చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆదివారం జరుగుతున్న కాంగ్రెస్ మహా ధర్నాకు మద్దతుగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ నాయకులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంలీలా మైదానం వేదికగా జరుగుతున్న పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. ధర్నాలో పాల్గొన్న వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, మందుల భానుకుమార్, వినోద్ రెడ్డి, డి. రేపాక సర్పంచ్ ముక్కాముల శ్రీకాంత్ యాదవ్, అజింపేట సర్పంచ్ లింగస్వామి, కంచనపల్లి సర్పంచ్ చెడే అంబేద్కర్, బాలెంల సైదులు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం కార్యదర్శిగా వేణుగోపాల్ రెడ్డి

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్

హక్కుల సాధన, సంక్షేమానికి కృషి చేస్తానన్న వేణుగోపాల్ రెడ్డి

మర్రిగూడ,నవంబర్ 01(విజన్ ఆంధ్ర):

తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కుంభం వేణుగోపాల్ రెడ్డి నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని ఫోరం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేణుగోపాల్ రెడ్డి సేవలను గుర్తించి ఆయనను నూతన కార్యదర్శిగా ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర



అధ్యక్షుడు బోట్ల కార్తీక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతంలోనూ, స్థానిక పాలనలోనూ ఉపసర్పంచుల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఉపసర్పంచుల చెక్ పవర్ పరిరక్షణ, హక్కుల సాధన మరియు ఐక్యత కోసం ఫోరం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. వేణుగోపాల్ రెడ్డి నియామకంతో ఫోరం కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఫోరం రాష్ట్ర నాయకత్వానికి వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న పలు జిల్లాల అధ్యక్షులు, మహిళా విభాగం నేతలు, ప్రతినిధులు వేణుగోపాల్ రెడ్డికి సన్మానించి,శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షురాలు,ముఖ్య నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా శ్రీ హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలు.....

శ్రీ శ్రీ శ్రీ హత్తిరాం బాలాజీ చారిటబుల్ టస్ట్ సభ్యులు ధరావత్ చంద్ర భాను నాయక్....

బీబీనగర్: 01/నవంబర్ (విజన్ ఆంధ్ర)

నవంబర్ 5, 6 తేదీల్లో వేడుకలు -- బంజారా సమాజం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి: ధరావత్ చంద్ర భాను నాయక్

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలను నవంబర్ 5, 6 తేదీల్లో తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ హత్తిరాం బాలాజీ మఠంలో ఘనంగా నిర్వహించేందుకు



ఏర్పాట్లు చేస్తున్నారుశ్రీ శ్రీ శ్రీ హత్తిరాం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు ధరావత్ చంద్ర భాను నాయక్ మాట్లాడుతూ, బంజారా సమాజానికి ఆరాధ్య దైవమైన శ్రీ హత్తిరాం బాలాజీ ఉత్సవాలు మన ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఈ పవిత్ర వేడుకల్లో అధికారులు, బంజారా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు బంజారా సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

జములపేట గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత.....

గ్రామ సర్పంచ్ బండారి మహేందర్....

బీబీనగర్: 01/నవంబర్ (విజన్ ఆంధ్ర)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో, భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో జములపేట గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోంది.గతంలో వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణానికి నోచుకోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా జములపేట గ్రామానికి మొత్తం 16 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, వారిలో ముగ్గురు లబ్ధిదారులు వివిధ కారణాల వల్ల ఇళ్లను నిర్మించుకోలేకపోయారు. దీంతో వారి స్థానంలో అర్హులైన మరో ముగ్గురిని ముసిరిగాని స్వామి ఎర్రనోల్ల అమృత తాడిపత్రి మహాలక్ష్మి ఎంపిక చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో నూతనంగా ఎంపికైన ముగ్గురు లబ్ధిదారులకు ఈరోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బార్ల మల్లికార్జున్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బండారి మహేందర్, ఉప సర్పంచ్ త్రిపుర బోయిన మల్లేష్ యాదవ్,

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మండల పార్టీ అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు

పాలకవీడు నవంబర్01 (విజన్ ఆంధ్ర):



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం అలింగాపురం గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన బోయిన సైదమ్మ మట్టయ్య, ఉప సర్పంచ్ ప్రభుదాసు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి సునీత, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందే రామకృష్ణ,స్థానిక నాయకులు పోరెడ్డి వీరారెడ్డి వెంకట్రామయ్య సీతయ్య ,మహేష్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆపదలో ఉన్న వారికి అండగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ మాల మహానాడు నాయకులు

మునుగోడు నవంబర్ 01(విజన్ఆంధ్ర)

మునుగోడు మండల కేంద్రానికి చెందిన నడిపెల్లి శ్రీనివాస్ తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండడంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం జాతీయ మాల మహానాడు నాయకులు ఆదివారం రోజున మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ?20,500/- (ఇరవై వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ తల్లి ముత్తమ్మకి అందజేశారు,

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,సమాజంలో ఆపదలో ఉన్న పేద, నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం ప్రతి



ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు, కులమతాలకు అతీతంగా మానవత్వంతో ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు,

ఈ కార్యక్రమంలో. గౌరవ అధ్యక్షులు గోలి చెన్నకేశవులు,జాతీయ మాల మహానాడు అధ్యక్షులు బొల్లు సైదులు,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల ప్రణయ్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి, సంఘం ఉపాధ్యక్షులు ముచ్చపోతుల శ్రీకాంత్, గోలి చంద్రమౌళి, బెల్లపు శివయ్య, రెడ్డి మల్ల యాదగిరి, పెరుమాండ్ల నరసింహ, ఈద రాములు, ముచ్చపోతుల భరత్ కుమార్, ముచ్చపోతుల నరసింహ గారు, గోలి హుస్సేన్, ఈద సైదులు, ఈద శ్రీకాంత్, పెరుమాండ్ల రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణంలో సాటిలేని వ్యక్తి.. ప్రదీప్ కుమార్

సీనియర్ న్యాయవాది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు

మోతె, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర):-

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ.. న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ తనదైన గుర్తింపు పొందిన సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం మోతె మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డుతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అన్నా అని పిలిస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చే ప్రదీప్ కుమార్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్నేహితులు కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సైతం తనవంతు సహాయం అందిస్తూ, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని



పేర్కొన్నారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ న్యాయ, సామాజిక సేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ, శ్రీలక్ష్మి ప్రసన్న ఎలక్ట్రికల్ బొర్రాజు మల్లయ్య, సామ ప్రభాకర్ రెడ్డి, బత్తిని కనకయ్య, మండవ రాము, గుండాల సైదులు, పజ్జురి ప్రవీణ్, బత్తిని శ్రీకాంత్, బత్తిని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు....

01/నవంబర్ (విజన్ ఆంధ్ర)



బీబీనగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు టంటం గణేష్ గారి నిశ్చితార్థ వేడుక కేపాల్ సమీపంలోని కె ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిచడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు,పట్టణ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

ఘనంగా బింగి శర్వాణి. తల్లిదండ్రులు మహేశ్వరి ఐలయ్య యాదవ్ కు సన్మానం.....

గ్రామ సర్పంచ్ ధర్నా బోయిన కిలందర్.....

బీబీనగర్: 01/నవంబర్ (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని మక్త అనంతరం గ్రామానికి చెందిన శ్రీ బింగి శర్వాణి. తల్లి తండ్రి మహేశ్వరి ఐలయ్య యాదవ్ గారి కుమార్తె టైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో గిన్నిస్ రికార్డు వరల్డ్ కప్ అందుకున్న సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువతీ యువకులు ఇలాంటి పథకాలు ఇంకెన్నో విద్యార్థుల



అందుకోవాలని మా యొక్క సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి కోరుకుంటూ మక్త అనంతరం గ్రామ సర్పంచ్ ధర్నా బోయిన కిలందర్ ఉపసర్పంచ్ గ్యార మనిషా వెంకటేష్ ,వార్డు సభ్యులు బాల బోయిన కవిత బాలనరసింహ, ధర్నాబోయిన శ్రీధర్, ధర్నాబోయిన మోహన్ కుమార్, బింగి శ్రావణ్ కుమార్ యాదవ్, పుట్ట ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క రవికుమార్ యాదవ్, టైక్వాండో మాస్టర్ గ్యార నాగరాజు రాపోల్ గణేష్, గ్రామ ప్రజలు, బాల బోయిన మహేష్ యాదవ్, బాలబోయిన శ్రీశైలం యాదవ్, గ్యార నవీన్ కుమార్, బాలబోయిన బాలరాజు యాదవ్, ముచ్చపతి నవీన్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

యాదాద్రిలో వేద స్వస్తి మహోత్సవం

-550 మంది వేద విద్యార్థులు, గురువులతో సామూహిక పారాయణం

యాదగిరిగుట్ట,నవంబర్1(విజన్ఆంధ్ర)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో వేద స్వస్తి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో 550 మంది వేద విద్యార్థులు, గురువులు ఒకేసారి చతుర్వేద మంత్రాలను పఠించడంతో ఆలయ ప్రాంగణం వేద ఘోషతో



మార్మోగింది.రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలకు చెందిన పవిత్ర మంత్రాలను సామూహికంగా పారాయణం చేశారు. వేద మంత్రాల నడుమ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు వేద ఘోషను ఆలకించి పరవశించారు. లోకకల్యాణం, సమాజ శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వేద పారాయణంలో పాల్గొన్న విద్యార్థులు, గురువులకు ఆలయ సంప్రదాయం ప్రకారం తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, వేద పండితులు శ్రీనివాస్ శర్మ, ఈవో భవానీ శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ఏఈవో సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పోట్ల రామ నర్సయ్య 50వ వర్ధంతి వేడుకలు

మునగాల నవంబర్01 (విజన్ ఆంధ్ర)



సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పోట్ల రామ నర్సయ్య 50వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు మాట్లాడుతూ... నవంబర్ మాసంలో సమాజ మార్పు కోసం అనేక మంది వీరులు ప్రాణాలర్పించారని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించిన పోట్ల రామ నర్సయ్యను, నాటి వెంగళరావు ప్రభుత్వం పోలీసుల ద్వారా కిరాతకంగా చిలకలగుట్ట అడవుల్లో కాల్చి చంపించిందని ఆరోపించారు. దోపిడీ, అసమానతలు ఉన్నంత కాలం విప్లవానికి చావులేదని, అమరవీరుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ప్రజా ఉద్యాలపై నిర్బంధ కాండను ప్రయోగిస్తోందని, రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజలపై 8 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారం మోపాలని చూడటం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ధరావత్ రవి, నాయకులు పొన్నం బ్రహ్మం, బూరగోమ్ముల కోటయ్య, డి. సైదా, గడ్డం యలమంచి, తెలిబోయిన బిక్షం, ధరావత్ పాండు, గడ్డం వినయ్, గోపమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

26వ రోజు అన్నప్రసాద వితరణ.

అనంతగిరి నవంబర్ 01 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ శబరిమలగా ప్రసిద్ధిగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో 23వ రోజు అన్నప్రసాద వితరణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1200 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి నిర్వాహకులు అన్నప్రసాదం అందించారు. దాతలు బుర్రాపుల్లారెడ్డి--సుధారాణి, వారి కుమారుడు బుర్రా ప్రమోదొడ్డి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్--ప్రత్యూష దంపతులు అన్నప్రసాద వితరణకు సహకరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు దాతలకు



కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పందిరి వీరయ్య, కొమెర వెంకన్న, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గంగా బోయిన సాయి, ఆవుల వీరబాబు, కనకయ్య, దండు రమేష్, ఈదుల యాదగిరి, కనకయ్య, జెర్రిపోతుల రాము, ఈదుల సత్యం, కో మెరి వెంకన్న, సిద్దేపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు, మాలధారణ స్వాములు. అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఓట్ బచావో -- దేశ్ బచావో

-బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర):

రాహుల్ గాంధీకి సంఘీభావంగా రాంలీలా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ శ్రేణుల గర్జన మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ఉద్యమానికి మద్దతుగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాహుల్ గాంధీకి సంఘీభావం ప్రకటించి ఓటు హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి తమ మద్దతును తెలియజేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నినాదాలు చేశారు.ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే చర్యలను సహించేది లేదని నాయకులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఓటర్ల హక్కులకు రక్షణ కల్పించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమానికి భువనగిరి కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు



ప్రకటించాయి.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాదని, ఆ పునాదిని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భువనగిరి నుంచి ఢిల్లీ వరకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు జాతీయ స్థాయి ఉద్యమంలో తమ భాగస్వామ్యాన్ని చాటిచెప్పారు. జాలిగం విగ్నేష్ కౌన్సిలర్, ఈరపాక నర్సింహా మాజీ కౌన్సిలర్,మంగ ప్రవీణ్ జిల్లాయువజన కాంగ్రెస్ అధ్యక్షులు, షేక్ మదర్ బబ్లూ, బొల్లపల్లి అశోక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

నక్కల జానమ్మని నివాళులర్పించిన.....బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్01(విజన్ ఆంధ్ర);



పెద్దవూర మండలం, తుంగతుర్తి గ్రామపంచాయతీలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ నక్కల జానారెడ్డి మాతృమూర్తి స్వర్గీయ నక్కల జానమ్మ దశదిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో రంజిత్ అన్న యువసేన అధ్యక్షులు కుంటిగొర్ల.రాజశేఖర్ యాదవ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కడియం సైదులు,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెండే అనిల్ కుమార్ యాదవ్,తెలకపల్లి శ్రీను,ముద్ద నవీన్ కుమార్,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం..

గ్రామ సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్....

బీబీనగర్: 01/నవంబర్(విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గూడూరు గ్రామానికి చెందిన పలసం బాలమణి నూతన ఇంటి నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్



ముగ్గు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, కసగోని అరుణ సత్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు కుశంగల దశరథ, అంకర్ల అశోక్, రాంపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

బిబినగర్:01/నవంబర్ (విజన్ ఆంధ్ర)



పట్టణ కేంద్రానికి చెందిన సోమశంకర్ గారి కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సోమ శివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, బీబీనగర్ మండలం గ్రంధాలయ అధ్యక్షులు పంజాల సదానంద గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, మాజీ ఉప్పసర్పంచ్ పంజాల సత్తయ్య గౌడ్, సోమ ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు టంటం రాఘవేందర్, మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, మరియు వివల్దాస్ మహేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాసుల సాయి గౌడ్, గోరికంటి మహేశ్, పాల్గొనడం జరిగింది.

39నకిరేకల్‌లో దొంగల బీభత్సం.. నిర్మాణంలో ఉన్న ఇళ్లే టార్గెట్!

నకిరేకల్ నవంబర్ 01(విజన్ ఆంధ్ర):

నకిరేకల్ పట్టణంలో దొంగలు రెచ్చిపోతున్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని విలువైన సామగ్రిని అపహరిస్తున్నారు. తాజాగా పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో చర్చి పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో భారీ చోరీ చోటుచేసుకుంది.

స్థానికంగా పెట్రోల్ బంక్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఆకుల శ్రీనివాస్‌కు చెందిన ఇంట్లో తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న సుమారు లక్షన్నర



నుంచి రెండు లక్షల రూపాయల విలువైన విద్యుత్ వైర్లను ఎత్తుకెళ్లారు.ఇదే తరహాలో పట్టణంలోని పలు కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి ఇళ్లు నిర్మించుకుంటుంటే, దొంగలు విద్యుత్ వైర్లు, ఫర్నిచర్‌తో పాటు ఇతర విలువైన సామగ్రిని అపహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న నకిరేకల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. చోరీలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

స్వర్ణ గిరిలో స్వామివారికి నిత్య కళ్యాణం

భువనగిరి అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర):

విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య



అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.

హీరో సుమన్‌ను ఆత్మీయంగా కలిసిన రచయిత డా. నర్రా ప్రవీణ్ రెడ్డి

నార్కట్ పల్లి, నవంబర్ 01(విజన్ ఆంధ్ర):

ఖమ్మం వెళుతున్న ప్రముఖ సినీ నటుడు సుమన్‌ను నార్కట్‌పల్లికి చెందిన ప్రముఖ రచయిత డా. నర్రా ప్రవీణ్ రెడ్డి ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా డా. నర్రా ప్రవీణ్ రెడ్డి తాను రచించిన పుస్తకాలను నటుడు సుమన్‌కు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం పుట్టపర్తి సాయిబాబా, బెయిల్ చిత్రాల్లో హీరోగా



నటిస్తున్నట్లు సుమన్ వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమలో వస్తున్న నూతన పోకడలు, సినిమా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులపై ఇరువురూ చాలాసేపు ఆసక్తికరంగా చర్చించుకున్నారు.

ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లికి చెందిన నాయకులు బోడ శంకర్, వార్డు సభ్యుడు జిల్లా మహేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో హోరాహోరీగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు.

గెలుపొందిన జట్లకు బహుమతులు అందచేత...

తిరుమలగిరి నవంబర్ 1 (విజన్ ఆంధ్ర)

తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14, అండర్-17 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎమ్మెల్యే మందుల సామేలు పోటీలను ప్రారంభించగా, నాలుగు నియోజకవర్గాల నుంచి 16 జట్లకు చెందిన సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14 బాలికల్లో కోదాడ, అండర్-17 బాలికల్లో కోదాడ, అండర్-14 బాలురలో హుజూర్‌నగర్, అండర్-17 బాలురలో కోదాడ జట్లు ప్రథమ స్థానాలు సాధించాయి. ద్వితీయ స్థానాల్లో వరుసగా హుజూర్‌నగర్, సూర్యాపేట, సూర్యాపేట, తుంగతుర్తి జట్లు నిలిచాయి. విజేతలకు ఎంఈఓ ఐ. శాంతయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిహెచ్ శ్రీనివాసరావు, ఎంఈఓ ఐ. శాంతయ్య, ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. కిరణ్ కుమార్, తుంగతుర్తి కార్యదర్శి సనీళ్ల యాదయ్య, పీఈటీ అంబేద్కర్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గౌడ సంఘం కమిటీ అధ్యక్షుడిగా ఎల్లంకి యాదగిరి

మునుగోడు నవంబర్ 01(విజన్ఆంధ్ర)



మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి గ్రామ గౌడ సంఘం కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. గౌడ కులస్తులందరికీ అండగా ఉంటానని అన్నారు,నన్ను అధ్యక్షులుగా ఎంపిక చేసిన గౌడ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులుగా అయితగౌని సైదులు, నకరికంటి యాదగిరి కోశాధికారి,అయితగోని మల్లేష్, ఎల్లంకి యాదయ్య, అయితగౌని యాదయ్య, వెంకన్న,నరసింహ, చంద్రయ్య, స్వామి,పల్లె లింగస్వామి,చేనగోని శ్రీను, తదితరులు,పాల్గొన్నారు.

దీక్షిత్ కు ఆశీర్వదించిన సర్పంచ్ రవి నాయక్...

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్01(విజన్ ఆంధ్ర);

పెద్దవూర మండలం,స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో చింతపల్లి గ్రామానికి చెందిన ఎడారి పీరయ్య - మాధురి లా కుమారుడు దీక్షిత్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు,చింతపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జటావత్ రవి నాయక్



హాజరై దీక్షిత్ కు ఆశీర్వదించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్షిత్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా దీవించారు.ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,ఉపసర్పంచ్ జానపాటి ఎల్లయ్య యాదవ్,ఏ వన్ కాంట్రాక్ట్ సుంకిరెడ్డి నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి,కొండలు,వార్డు నెంబర్ బాలు,జటవత్ చందు,మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత సర్పంచ్‌కు పరామర్శ..

మొక్క నాగమ్మ దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి

మోతె, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోతె మండలం ఉర్లుగొండ గ్రామ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లును మోతె మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్వర్గీయ మొక్క నాగమ్మ దశదిన కర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు భూక్య బిక్కు దారమళ్ళ గోవర్ధన్, భూక్య మల్సూర్, హలవత్ స్వామి, లింగయ్య, బర్మావత్ మల్సూర్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ఫీవర్ సర్వేలో ముగ్గురికి జ్వరం

28 మందికి వైద్య చికిత్స.. ముగ్గురి రక్త నమూనాలు ల్యాబ్‌కు

శాలిగౌరారం (విజన్ ఆంధ్ర) నవంబర్ 1:



శాలిగౌరారం మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించి, వారి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. మరో 28 మందికి వైద్య చికిత్స అందించారు.

అదేవిధంగా గ్రామ వీధులు, మురికి కాల్వల్లో దోమల నివారణకు స్ప్రే చేయడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనూ రవి, సూపర్‌వైజర్ మరియా, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి

నార్కట్ పల్లి, నవంబర్ 01(విజన్ ఆంధ్ర):

నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గల శబరి గార్డెన్స్‌లో ఆంధ్రజ్యోతి పత్రిక సబ్‌ఎడిటర్ భాశెట్టి ప్రవీణ్ కుమార్ -- మాధురి దంపతుల కుమారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు.ఈ వేడుకకు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి , నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

భక్తిశ్రద్ధలతో గోమాత పూజ

నాంపల్లి,నవంబర్,01(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని శ్రీ గోమాత గోశాలలోని శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సన్నిధానంలో బెల్లి సత్తయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ సాంప్రదాయంలో గోమాతను సకల దేవతల స్వరూపంగా భావిస్తూ పూజించడం ఆనవాయితీగా వస్తుంది. గోవును పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని హిందూ ధర్మంలో గోమాతకు విశిష్టమైన స్థానం ఉందని వారు పేర్కొన్నారు. ఆలయ ఆధ్యాత్మిక



వాతావరణంలో గోమాత పూజ భక్తి భావంతో సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు సభ్యులు జాల సుష్మ కిరణ్ యాదవ్ తన కుమారునికి అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జాల ముత్తమ్మ, పద్మ వెంకటయ్య, మేనత్త గీత, బెల్లి వెంకటమ్మ, సత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.